స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 19 - :: హైదరాబాద్ శనివారం 20 - 1 - 1962 :: - 4 పేజీలు 7 నయాపైసలు

హుసేనీఆలం నియోజక వర్గం

నేడే ఉప ఎన్నిక ఫలితం వెల్లడి

హైదరాబాద్, జనవరి 19: మున్సిపల్ కార్పొరేషన్‌కు పలు సేనీ ఆలమ్ నియోజకవర్గంనుండి నేడు జరిగిన ఉపఎన్నికలో దాదాపు 50 శాతం ఓటర్లు పోలింగులో పాల్గొన్నారని భావింప బడుతున్నది. ఈ నియోజక వర్గం మొత్తం ఓటర్ల సంఖ్య 6084.

మజ్లిస్ కార్పొరేటర్ మృతివల్ల ఇక్కడ ఉపఎన్నిక అవసరమైంది ఈ తడవ ఇక్కడినుండి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థికి పోటీగా మజ్లిస్ మరియు ఇండిపెండెంట్ అభ్యర్థులు నిలచారు. రేపు ఓట్లు లెక్కపెట్టబడి ఫలితం వెల్లడింప బడుతుంది.

స్వాధీనముతో తుది వేలం

సుల్తాన్ బజార్ లోని మహంకాళిఆలయంనుండి కొద్ది అడుగుల దూరములో టాకుజా గుజాతిషా వద్దగల 2 ఇండ్లు నెం. 8-5-18, నల్లాలైటు మున్నగు అన్ని సౌకర్యములు గల వాటిని 21-1-62 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలంలో అమ్మబడును.

ఆంధ్రజనత ఆక్షనీర్స్

సుల్తాన్ బజార్ బడీచావిడీ రోడ్.

మర్లీ నెం. 4-2-92

మతపాక్షికత్వ నిర్మూలనకు దేశాభివృద్ధి అవసరం

దారిద్ర్యం, అజ్ఞానం సంకుచితత్వాలకు కారణం

కేంద్ర ప్రభుత్వ రవాణా మరియు పర్యాటక మంత్రాంగ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర అయ్యర్ హైదరాబాద్ నగరంలోని టూరిస్టు బ్యూరోను మరియు పరేశ్వరం పవిలియన్‌ను 19వ తేదీన దర్శించారు.

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీఎస్. కె. పాటిల్ అభిప్రాయం

హైదరాబాద్, జనవరి 19

దారిద్ర్యం అజ్ఞానంవల్లనే మతపాక్షిక స్వభావాలు వృద్ధి చెందుతున్నాయని ప్రస్తుతస్థాయిలో ఆర్థికపారిశ్రామికరంగాలలో అభివృద్ధి సాధింపబడినచో రానున్న పదిపదిహేను యేండ్లలో ఈదోషాలన్నీ నిర్మూలనం కాగలవని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇక్కడ అభిప్రాయ పడినారు.

దారిద్ర్యం అజ్ఞానం నిర్మూలింప బడిన భాషామతం రాష్ట్రం ప్రాతిపదికపై ప్రజలుకీచులాడుకోవడం మానుతారని వీరన్నారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంస్థసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ హింసయులు నిక్కులు నివసించే ప్రాంతాల నుండి ముస్లింలు. ముస్లింలు నివసించే ప్రాంతాల నుండి హిందువులు శాసన సభలకు యెన్నిక అయ్యే మంచిరోజులురావాలనితాము శాంక్షిస్తున్నామన్నారు-

మత పాక్షిక సంస్థల నిషేధించడం సరైన చర్య కాదని ఆ విధంగా జేయడంవల్ల మతపాక్షికత్వం సంకుచితత్వం ఇంకా ప్రబలగలవని శ్రీ పాటిల్ అన్నారు.

పత్తర్‌ఘట్టీ ను. డి రిక్షా డ్రైవర్ పోటీ

హైదరాబాద్, జన 19

పత్తర్ ఘట్టీ అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఇత్తెహాదుల్ ముసల్మీన్ అధ్యక్షుని కుమారుడు సలాహుద్దీన్ పోటీ చేస్తున్నందున ఆతనికి పోటీగా నిలబడుటకు రిక్షా డ్రైవర్ మీర్ సర్దార్ అలీ నిర్ణయించుకున్నాడు సర్దార్ అలీ ఇప్పటివరకు మజ్లిస్ సభ్యుడు-ఇప్పుడు ఆ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు-

ధోన్ నుండి శ్రీ సంజీవరెడ్డి పోటీ

నామినేషన్ పత్రం దాఖల్

హైదరాబాద్, జన 19

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నామినేషన్ పత్రాలు యీవేళ కర్నూలు జిల్లా ధోన్ నియోజక వర్గంలో దాఖలు చేయబడ్డాయి.

చిత్తూరు, అనంతపూర్, కర్నూలు జిల్లాల పర్యటన అనంతరం శ్రీసంజీవ రెడ్డి నేడు హైదరాబాద్ వచ్చారు. గత ఎన్నికలలో తాను ఎన్నికైన శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు అనేక నియోజక వర్గాలలో తనను పోటీ చేయాల్సిందిగా ఆహ్వానించారని ధోన్ నియోజక వర్గాన్ని చివరకు తాను నిర్ణయించుకున్నానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తాను రాత్రి హైదరాబాద్‌కు రైలెక్కుతూ గతరాత్రే నామినేషన్ పత్రాలమీద సంతకాలు చేశానన్నారు.

త్రాగిన మైకంలో ఆత్మహత్య తలంపు

పై అధికారికి మిలటరీహవల్దార్ తెలివిడి

హైదరాబాదు, జన 19

నిన్న ఉదయం ఒకఆర్మీ అధికారుకు, తాను ఇంకో పదినిమిషాలలో ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు హవల్దారు ఫోనుచేసి మిలిటరీని, నగరపోలీసులను కలవరపరిచాడు-

హవల్దారు రక్షణకై ఆర్మీ అధికారి వెంటనే పోలీస్ కంట్రోల్ రూముకు ఫోను చేసి, అనుమానమున్న ఆత్మహత్యాస్థలాలలో పోలీసు బందోబస్తు చేయించాడు-

ఆనందభవన్‌లో హవల్దారు ఉంటాడనుకొని, పోలీసుఆర్మీ అధికారులు చుట్టుముట్టారు-కానిఅతడు అంతకుముందే అక్కడినుండి పోయినట్లు తెలిసింది-

ఒక బార్ షాపులో తెలుసుకోగా మరుగు నిమిషాల క్రితమే హవల్దారు త్రాగి ఒగర్చుకుంటూ వెళ్ళిపోయినట్లు తెలిసింది-

ఈవిధంగా ఇదివరకు రెండుసార్లు తప్పుత్రాగి ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు ఫోనుచేశాడని పోలీసు ఉన్నతోద్యోగికి. యూనిట్ కాప్టన్ తెలియజేశాడు-

ఈ విధంగా ఫోను చేయడం ఇదిమూడో సారి- త్రాగిన మైకం దిగిన తరువాత హవల్దారు తనయూనిట్‌కు వచ్చేవాడు-

సామర్థ్యం చూపి మన్నన పొందాలి

ఉద్యోగులకు ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 19

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం- వి- పాయ్ గజిటెడ్, నాన్‌గజిటెడ్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తూ, పరిపాలనారంగంలో అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఉద్యోగులు సమైక్యతా సామర్థ్య భావాలను పెంపొందించుకోవాలన్నారు-

నిన్న సాయంత్రం శ్రీ ఎం- వి- పాయ్ సర్వీస్ సెమినార్‌కు ప్రారంభోత్సవము చేశారు.

పాశ్చాత్య దేశాలతో పోల్చిచూచినచో మనదేశంలో ఉద్యోగులస్థాయి అధికంగా ఉన్నను సామర్థ్యం కొరతగా ఉందన్నారు. బహుశః ఉద్యోగులపై పాశ్చాత్య ప్రభావం పడి ఆనాటి విభజించి పాలించే బ్రిటిష్ సూత్రమే పాటుకపోవుటే యిందుకు మూలం కావచ్చునన్నారు.

ఉద్యోగుల అసమర్థత గురించి ప్రజలనుండి ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయనీ, వాటిని నిరోధించుటకు సమర్థవంతంగా పనిచేయాలని శ్రీ పాయ్ ఉద్బోధించారు.

గోవాముడిఇనుముపై పోలెండు మోజు

తాము దిగుమతిచేసుకొని యంత్రసామగ్రిని పంపుతామని పోలిష్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, జన 19

ఇండియా-పోలెండు దేశాల మధ్యగల వాణిజ్యాన్ని గోవాకు కూడా వర్తింపజేయుటకు భారతదేశంలోని పోలిష్ రాయబారి డా॥ జూలియస్ కాట్‌జుసూచే తమ ఆకాంక్షను వెల్లడించారు,

డా॥ కాట్‌జుసూచే ఈ మధ్యనే వాలుగురోజులపాటు గోవాను సందర్శించారు. గోవానుండి తమ దేశం ముడిఇనుము ఎగుమతి చేసుకొనడానికి మారుగా ఎక్సుక్ వేటర్‌లను బుల్‌డోజర్‌లను క్రేన్‌లను సరఫరా చేయగలమని ఈ యంత్రములు గోవాలోని ముడి ఇనుము గనులకు చాలాఅవసరమని వీరు తెలిపారు.

గోవాలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన యంత్రాలు పోలెండు భారతదేశానికి సరఫరాచేయగలదని భారతదేశములోని పోలిష్ రాయబారి చెప్పారు. పోర్చుగల్ వలస పాలనలో వెనుకబడిఉన్న గోవాపారిశ్రామికాభివృద్ధికి ఈ యంత్రాలు యెంతగానో దోహదకారి కాగలవని అభిప్రాయపడినారు.

భారతదేశంనుండి పోలెండు ఇప్పటికే ముడిఇనుమును దిగుమతి చేసుకుంటున్నది. గోవాలోలభించే ముడి ఇనుము బిహార్, ఒరిస్సాలలో లభించే దానికన్నా తక్కువ రకానిదయినా గోవా ముడి తీసుకొనివెళ్ళడానికి రవాణా సౌకర్యాలు యితర విశ్వు అధికంగా ఉన్నాయని పోలిష్ రాయబారి అన్నారు. తాము ఈవిషయమై భారతప్రభుత్వంతో సంప్రతించగలమన్నారు.

కాశ్మీర్‌పై భద్రతా మండలి చర్చ

కరాచీ, జన 19

భారతదేశంలో జనరల్ ఎన్నికలు ముగిసేవరకు కాశ్మీర్‌సమస్యను భద్రతా మండలిలో చర్చకు తేరాదని పాశ్చాత్యరాజ్యాలు భావిస్తున్నాయని అందువలన భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై చర్చను ఇప్పటిలో ప్రారంభించక పోవచ్చునని భావించబడుతున్నది. అందువలన పాకిస్థాన్ ఉన్నతాధికారవర్గాలు ఈవిషయమై సంప్రతిస్తున్నాయి.

28వ తేదీ వరకు వేచిఉండ డానికి ఎస్. జి. ఓల కార్యవర్గ నిర్ణయం

కనీసకోర్కెనైనా ప్రభుత్వం ఆమోదించకపోతే ఆపెన తగుచర్యనిర్ధారణకై కమిటీ ఏర్పాటు

(మా విలేఖరి)

హైదరాబాద్, జన 19

ఒకే గ్రేడులో రెండుసంవత్సరాలు ఉన్న ప్రతిఉద్యోగికి కనీసం రు. 5 వరకయినా లాభంఉండేట్లుఒకఇంక్రిమెంట్ ఇవ్వాల్సిందిగా నిన్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశములో ప్రతిపాదింపబడిన కనీసకోర్కెను ప్రభుత్వం ఆమోదించేందుకై 27వ తేదీవరకూ వేచిఉండాలని ప్రభుత్వం ఆ కనీస కోర్కెనుకూడా మన్నించకపోతే 28 వ తేదీన సమర్థవంతమైన తగుచర్యకు పూనుకోడానికి రాష్ట్ర ఎస్-జి-ఓల సంఘ కార్యవర్గం తీర్మానించింది.

గతరాత్రి 8-15 నుండి నేటి ఉదయము 9 గంటలవరకు ఎస్-జి-ఓల సంఘ కార్యవర్గ సమావేశంలో అన్ని పరిస్థితులూ సమగ్రంగా పరిశీలింపబడినాయి. ప్రభుత్వం కనీస కోర్కెను మన్నించకపోతే తీసుకోవలసిన తక్షణ చర్యలను నిర్ణయించేందుకు అధ్యక్షుడు, అసోసియేట్ అధ్యక్షుడు, కార్యదర్శిగల ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. అవసర అదేశాలను ఈ కమిటీ 28 వ తేదీన అన్నియూనిట్లకు టెలిగ్రాంలద్వారా తెలియజేయగలదు

27 వ తేదీన మంత్రివర్గ సమావేశము జరుగుతుంది. ఆ సమావేశంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ప్రతిపాదింపబడిన ఎస్-జి-ఓల కనీసకోర్కెను ప్రభుత్వం మన్నించి ప్రభుత్వానికి, ఎస్-జి-ఓలకు తద్వారా ప్రజలకు సంతోషప్రదంగా నిర్ణయించగలదనే సంఘ కార్యవర్గం ఆశిస్తున్నది. కాగా 28 వ తేదీవరకూ కొత్తస్కేళ్ళ అప్షను అవి ఉంచాల్సిందిగా ఎస్-జి-ఓలకు కార్యవర్గం సూచిస్తూ తీర్మానించింది.

కాంపెన్సేటరీ అలవెన్సును కాలూకా, జిల్లాకుటౌన్‌లకు కూడా అమలు పరచాలనీ, 1958-61 లో జరిగిన పే రివిజన్‌లవలన కలిగిన కష్ట నిష్ఠురాల విచారణకు ఒక సంఘాన్ని వేయాలని కూడా ఎస్-జి-ఓల కార్యవర్గం కోరినది. ప్రభుత్వోద్యోగుల కాండక్టు రూల్స్ పరిశీలనను ముగించిన ఉన్నతస్థాయి కమిటీకే ఈసిబ్బంది కష్టాల విచారణ బాధ్యత అప్పగించవచ్చునని కూడాసూచించబడుతున్నది. పోలింగ్ డ్యూటీకివెళ్ళే ఉద్యోగులకు అడ్వాన్సు పే కాకుండా మునుపటివలెఅడ్వాన్సు డి-ఏ ఇవ్వించాలని కూడా ప్రభుత్వాన్ని ఎస్-జి-ఓల కార్యవర్గం కోరింది. పోలింగు డ్యూటీమీదఉండే ఎస్-జి-ఓలు తపాలా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలనికూడా కార్యవర్గం సూచిస్తున్నది.

రోడ్డుమార్గాలద్వారా బొగ్గు రవాణా

రోడ్ల భద్రతామండలి స్థాపనకు రవాణా కమిషనర్ల సమావేశం సిఫార్సు

హైదరాబాద్, జనవరి 19

రోడ్డు ప్రమాదాల నివారణకూ, రోడ్లపై భద్రతనుగురించి తెలియజేయడానికీ, మోటారుశకటాల డ్రైవర్లకు శిక్షణపథకాలు తయారు చేయడానికీ, భద్రతావారోత్సవాలను నిర్వహించడానికీ రోడ్లపై భద్రతను గురించి పరిశోధనలు జరపడానికీ సూచనలుచేసే నిమిత్తం జాతీయ రోడ్లభద్రతామండలిని నెలకొల్పాలని యిక్కడ జరుగుతున్న రాష్ట్ర రవాణా కమిషనర్ల సమావేశం సిఫార్సు చేసింది.

బొగ్గు రోడ్డు మార్గాల ద్వారా రవాణా చేయడాన్ని ప్రోత్సహించడానికి లైసెన్సింగు పద్ధతిని సడలించాలనీ, యితర సౌకర్యాలు కల్పించాలని కూడా సిఫార్సు చేశారు. ట్రక్కు-డ్రైవర్లను నడిపితే నిర్వహణవ్యయం తగ్గుతుందనీ, కేంద్ర రవాణా శాఖ యీ విషయాన్ని పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి ఒక పథకాన్ని రూపొందించాలని కూడా సిఫార్సుచేశారు.

లైసెన్సింగు విధానంగురించి ప్రస్తావించి ప్రతిరాష్ట్రంలోనూ అనుభవజ్ఞుడయిన గణాంక శాస్త్రవేత్త - ఆర్థికవేత్త అర్హత కలిగిన నిబ్బందిని ఏర్పరిచి ట్రాఫిక్ సర్వేలనుజరిపి, అదనపు రిగ్యులర్ పర్మిట్లు ఇచ్చే విషయము పరిశీలించాలని కూడా సూచించారు.

అనేక రాష్ట్రాల గుండా ప్రయాణం చేస్తూ పరుకుల ఎగుమతి దిగుమతి శేషముతోనిశకటాలపైఆరాష్ట్రాలుపన్ను విధించరాదనీ, సిఫార్సుచేశారు, ఈ సిఫార్సుల వివరాలు అమలుపరిచేవిధానం అంతర్రాష్ట్రీయ రవాణా కమిషను నిర్ణయించాలన్నారు.

సాధ్యమైనంతవరకూ, తణిఖీ కేంద్రాలను కనీస సంఖ్యకు తగ్గించి. సంచార దళాలద్వారా ఆకస్మికతణిఖీలు జరపాలన్నారు. తణిఖీ కేంద్రాలు తప్పనివరి అయినచోట్ల తణిఖినిమిత్తం శకటాలు రోడ్డుకడ్డంగా నిలబడకుండా ఆ కేంద్రాలకు ప్రక్క రోడ్లు వేయాలన్నారు.

సమష్టిగానడిచే విడిమోటారుయజమానులు ఉమ్మడి స్టాండులు, బస్సు నిలిచే స్థలాలు యేర్పాటు చేసే దూర ప్రయాణపు పర్మిట్లు మంజూరు చేయడములో వారికి ప్రాధాన్యం యివ్వాలనీ, సరసలున హామీ తీసుకుని చెర్మిన్ పన్ను వసూలుచేసే సౌకర్యాలు కల్పించాలన్నారు.

వినోద యాత్రికుల ప్రత్యేక శకటాలు యథేచ్ఛగా ప్రయాణాలు సాగించడానికి అవసరమైన సౌకర్యాలను పరిశీలించి సిఫార్సు చేయడానికి యీ సమావేశం ఒక సంఘాన్ని నియమించింది. రాష్ట్ర రవాణా సంస్థలు, ప్రైవేటు సర్వీసులవారు ప్రయాణీకులకు సౌకర్యాలుకల్పించనిచోట్ల స్థానిక సంస్థలు కల్పించాలన్నారు.

కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర్ అయ్యర్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. అన్ని రాష్ట్రాలు, యూనియన్ ప్రాంతాల రవాణా కమిషనర్లు యీ సమావేశానికి హాజరయినారు.

మిగిలి ఉన్న సీట్లకు అభ్యర్థుల నిర్ణయం

ఎ. ఐ. సి. సి. నుండి తుది జాబితా ప్రకటన

హైదరాబాద్, జన 19

ఆంధ్రప్రదేశ్ నుండి మరికొన్ని లోకసభ శాసన సభా స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను నేడు ఎ.ఐ.సి.సి ప్రకటించింది.

ఈ జాబితా ప్రకారం యాఖుత్‌పూరా స్థానానికి నిర్ణయింపబడిన మహబుద్దీన్ అహ్మద్ ఖాన్ స్థానే మాజీ కార్పొరేటర్ ఎం. ఏ. రషీద్ నిర్ణయింపబడ్డారు. సిర్సిల్లా నియోజక వర్గంనుండి శ్రీ జి. సంజీవరెడ్డి అభ్యర్థిగా నిర్ణయమైనారు.

అనంతపూర్ లోకసభ స్థానం శ్రీమతి యశోధరారెడ్డికి కేటాయించారు. బొబ్బిలి అసెంబ్లీ స్థానానికి ఎం.వి. లక్ష్మీనారాయణ, అత్తిలికి వి వెంకటరత్నం, గుంటూరు 2 స్థానానికి చేబ్రోలుహనుమయ్య, బుచ్చిరెడ్డిపాలెమునకు ఎం-నానాదాస్, పలమనేరుకు కె-నంజప్ప, బూర్గంపాడుకు కడెంరామయ్య, ఖమ్మంకు పి- త్రినాథరావు, ఆలేరు నుండి పుల్లారెడ్డి నిర్ణయింపబడ్డారు- ధోన్ నుండి శ్రీ నీలం సంజీవరెడ్డి పోటీచేస్తున్నారు.

మార్చి 12 నుండి పార్లమెంటు తుది సమావేశం

మే 3వ వారంలో క్రొత్తపార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, జన 19

మార్చి 12 వ తేదీన ప్రస్తుత పార్లమెంటు తుదిసమావేశానికి రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు.

రాజ్యసభ లోకసభ రెండూ మార్చి 30 వ తేదీవరకు సమావేశ మవుతాయి. మార్చి 31 వ తేదీన లోకసభ రద్దవుతుంది. రాజ్యసభలో ఖాళీఅయ్యే స్థానాలకు ఏప్రిల్ 2 వ తేదీన ఎన్నికలు జరుగుతవి

కేంద్ర మంత్రిమండలి నిర్మాణమై కొత్త పార్లమెంటు సమావేశమయ్యే వరకు అవసరమయిన ఆర్థిక వ్యవహారాలు ఇప్పటి పార్లమెంటు మార్చి సెషన్‌లో చూడబడుతవి. కొత్త బిల్లులుగాని యిప్పుడు పెండింగులోఉన్న బిల్లులుగాని చేపట్టబడవు.

రెండు సభలలోను అధ్యక్ష ప్రసంగముమీద, శాశ్వాలిక అవసరాలకై ప్రతిపాదింపబడే రైల్వే మరియు కేంద్రబడ్జెటులపైన చర్చజరుగుతుంది. క్రొత్త పార్లమెంటు సమావేశమయ్యే వరకు అవసరమయిన ఖర్చు వర్చులు ఆమోదింపబడుతవిఅయితే ఈసమధ్యాంతర కాలం మూడునెలలా లేక ఐదు నెలలా ఇంకా నిర్ణయింపబడలేదు.

క్రొత్త లోకసభకుఎన్నికలు మార్చి నెల ఆఖరువరకు దాదాపు పూర్తిఅవుతవి క్రొత్తపార్లమెంటు బహుశా మే నెల మూడవ వారం వరకు సమావేశ పరచబడుతుంది.

'దక్కన్' మిశ్రమ జాతి మొక్కజొన్న

దేశవ్యాప్తంగా ప్రచారానికి యేర్పాటు

హైదరాబాద్, జన 19

దేశస్థాయిలోమిశ్రమజాతిమొక్కజొన్న ఉత్పత్తిని వంసజాన్ని చేపట్టడానికి భారత ప్రభుత్వం మేలి రకమయిత్తనాల కార్పొరేషన్‌ను యేర్పాటు చేస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టర్ డి. విశ్వనాథరెడ్డి నేడు తెలిపారు.

హైదరాబాదు శివారగు అమీర్‌పేటలోని మొక్కజొన్న పరిశోధనా సంస్థలో దక్కన్ మిశ్రమజాతిమొక్కజొన్న విడుదల చేయబడిన సందర్భముగా వీరు పై అంశాన్ని తెలియచేశారు-

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ మేలిరకంమొక్కజొన్న ఉత్పత్తి స్కీముక్రింద రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ సహకారంతో యేర్పరచిన వాల్గు ప్రధాన పరిశోధనా కేంద్రాలలో అంబర్‌పేట కేంద్రమొకటి-

ఎక్కువ ఉత్పత్తిని ఇచ్చే మొక్కజొన్నను కనిపెట్టిన తర్వాత భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ ఇప్పుడు ఈ రకాన్ని బహుళ ప్రచారములోనికి తీసుకోవస్తున్నదని కరీంనగర్ జిల్లా హుజూరాబాదు తాలూకాలోనిమెడ్‌పల్లిగ్రామంలో ఇదిఎక్కువగాపండించబడుతున్నదని శ్రీవిశ్వనాథ రెడ్డి తెలిపారు-

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షుడు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగప్రత్యేక కార్యదర్శి వి- శంకర్ మూడవ ప్రణాళికాంతానికి ప్రస్తుతం మొక్కజొన్న పంటక్రింద ఉన్న భూమిలో బాల్గవ భాగం ఈమిశ్రమజాతి మొక్కజొన్న క్రిందికి రాగలదన్నారు.

కోర్టు లాకప్ నుండి ఖయిదీ పరారీ

హైదరాబాద్, జన 19

శిక్ష వేయబడి సికింద్రాబాద్ మేజిస్ట్రేటుచే విచారణలోఉన్న గోపాలన్ అను ఖయిదీ కోర్టు కాంపౌండులోని లాకప్‌నుండి తప్పించుకొని పారిపోయాడు. ఈ సంఘటన నగర పోలీసు (క్రైమ్) లలో సంచలనాన్ని కలిగిస్తున్నది.

ఈ గోపాలన్ ఒక కేసులో శిక్ష వేయబడి మరోకేసుసందర్భంగా విచారణ చేయబడుతున్నాడు.

మరికొందరిచే నామినేషన్‌ల దాఖల్

హైదరాబాదు, జనవరి 19

నేడు హైదరాబాదు రిటర్నింగు ఆఫీసర్‌కు రాష్ట్ర శాసన సభకు పోటీచేయడానికి పత్రాలుగుమంది తమ నామినేషన్ పత్రాల అందచేశారు.

హైదరాబాదు నగర పార్లమెంటరీ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడుతున్న డాక్టర్ జి. ఎస్-మేల్కోటేకు దమ్మీ అభ్యర్థిగా శ్రీమతిషాహజహాన్ బేగం ఎం-ఎల్.ఏ నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేసింది.

అసెంబ్లీకి ముషీరాబాదు నుండి ఎస్- సత్యనారాయణరెడ్డి (కమ్యూ) వి- రామారావు (జనసంఘం) టి. అంజయ్య (కాం) ఎస్- శంకరయ్య (ఇం) సుల్తాన్‌బజార్, కేశవరావు అహ్మద్ పూర్కర్ (ఇం) కె- నారాయణరావు (ఇం) అసిఫ్‌నగర్, ఎం. ఎం హాషిమ్ (కాం) సయ్యదు రహమతలి (కాం- డమ్మీ) మలక్‌పేట, మీర్ అహ్మదుఅలిఖాన్ (కాం) సయ్యద్ అబ్దుల్ రహమాన్ (ఇం) సయ్యదు హసన్ (ఇం) పత్తర్ ఘట్టి, డాక్టరు రాజ్‌బహద్దూర్ గౌడు (కాం) జూబ్లిహిల్స్, ఎం. గోవిందాచారి (ఇం) నామినేషను పత్రాల దాఖల్ చేశారు.

ఇంకా సికింద్రాబాద్ నుండి అసెంబ్లీకి కె-ఎస్- నారాయణ (కాం), అంజయ్య (సోష) రాధాకిషన్, జగన్నాథం (ఇం), కేశవరెడ్డి(స్వ), నామినేషన్ పత్రాల దాఖల్ చేశారు- సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గంనుండి కేంద్ర పౌర వినూనయాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశారు. పుల్లిరామస్వామి (ఇం) కొండా సత్యనారాయణ రెడ్డి (కాం) గుమ్మడి మల్లారెడ్డి (ఇం), వందేమాతరం రామచంద్రరావు (ఇం), లక్ష్మీనారాయణ (జనసం) నామినేషన్‌ల దాఖల్ చేశారు-

యల్లారెడ్డి నియోజకవర్గం నుండి డిప్యూటీ స్పీకరు శ్రీమతి సదాలక్ష్మి నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేసింది-

అసాధారణ ప్రకటన

ప్రొడ్యూసర్ ఎన్. టి. రామారావు

ఆదివారం 21 వ తేదీ ప్రభాత్ టాకీస్ హైదరాబాద్, అలంకార్ సికింద్రాబాద్‌లలో సాయంత్రం 6 గంటలు రాత్రి 9-30 గంటల ఆటలందు సేజిపైకి వచ్చి ప్రేక్షకులకు కాన్పిస్తారు.

ఎన్. ఏ. టి. వారి: **గులేబకావళి** కథ (తెలుగు)

కా॥ యన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, ఋష్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభన్, నల్లరామమూర్తి.

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 3-45, 6-00 మరియు 9-30,

మరియు రామా- వరంగల్ — శ్రీప్రభాత్- నిజామాబాద్

—నియరిలీజ్.

విజ్ఞాన కళా కేంద్రం (రిజిస్టర్డ్) ఫిల్ భాన

హైదరాబాదు వారి సహాయార్థం

ది. 20-1-62 శనివారము గం॥ 7-30 లకు

ఎగ్జిబిషన్ థియేటరులో (హైదరాబాదు)

(అమెరికా, యూరప్ మొదలగు దేశాలలో అనేక ప్రదర్శనలిచ్చి అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన)

కుమారి కమల, రాధ, వాసంతి

(కమలాలక్ష్మణ్ పార్టీ) వారిచే

అత్యద్భుత భరతనాట్య ప్రదర్శనము.

ప్రవేశ రుసుము:— రూ. 10, 5, 3, 2.

(3 సంవత్సరముల పై వయస్సుగల పిల్లలకు టిక్కట్లు కొనవలయును)

టిక్కట్లు దొరుకుస్థలము:— విజ్ఞాన కళా కేంద్రం, 15-8-429, ఫిల్ భాన, హైదరాబాదు, (ఫోన్ 5587) హాల్ వద్దకూడ టిక్కెట్లు అమ్మబడును.

ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు

మొదలయినవాటి ప్రచురణ, ముద్రణ

న్యూఢిల్లీ, జనవరి 19

ప్రజా ప్రాతినిధ్య చట్టం (1951) లోని 127 ఎ అనే కొత్త సెక్షన్ అందు మూలముగా ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలూ, పోస్టర్ల ముద్రణ ప్రచురణల విషయంలో విధించబడే పరిమితులను రాజకీయపార్టీలు, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు, ముద్రణాలయాల యజమానుల దృష్టికి తెస్తూ ఎన్నికల కమీషన్ కార్యాలయం నేడొక పత్రికాప్రకటన చేసింది. ఆ పత్రికటనలో ఇంకా ఇలా ఉన్నది.

అచ్చువేసిన లేఖ (చేతితో వ్రాయడం కాకుండా ఇతర విధంగా) అనేక ప్రతులను తయారుచేసిన కరపత్రం, చేతినోటీసులు, లేదా పోస్టర్ల ముందు వైపున ముద్రాపకుల, ప్రచురణకర్తల పేరు, చిరునామా ఉండాలని ఈ సెక్షనులో నిర్దేశింపబడింది. ముద్రణాలయ యజమాని అట్టిపత్రం ప్రచురించే ప్రచురణకర్తవద్దనుంచి ఆయన గుర్తు తెలియచేసే డిక్లరేషన్‌ను ఆయన సంతకంతో పొందాలి. దానిపై ఆయన్ను స్వయంగా ఎరిగిఉన్న ఇద్దరు వ్యక్తులు ధ్రువీకరిస్తూ చేసిన సంతకాలు ఉండాలి.

ఇటువంటిపత్రం రాష్ట్రరాజధాని నగరంలో ముద్రింపబడితే అది ముద్రించిన వెంటనే ముద్రణకర్త దానిని ప్రధాన ఎన్నికల అధికారికిన్నీ, అది యితరచోట్ల ముద్రింపబడితే దాన్ని జిల్లా మేజిస్ట్రేటుకూ పంపాలి ఈ సెక్షన్‌లోని ఏ నిబంధన నయినా ఉల్లంఘించినట్లయితే ఆరునెలల వరకు జైలుశిక్ష, లేదా రెండువేల రూపాయలవరకు జుర్మానా లేదా ఈ రెండూ విధిస్తారు.

అయితే ఎన్నికల సభలకేదీ, శాలము, స్థలము, యితర వివరాలు తెలిపే లేఖ ఎన్నికల ఏజెంట్లకూ, కార్యకర్తలకూ ఇచ్చేఆదేశాలు వివరించే చేతినోటీసులు, పోస్టర్లకు ఈ అంతలు వర్తించవు.

మరికొందరిచే నామినేషన్ల దాఖల్

హైదరాబాద్, జనవరి 19

హైదరాబాద్ నగరంలోని వివిధ నియోజక వర్గాలనుండి పదమూడు మంది అసెంబ్లీకి, ముగ్గురు లోకసభకు నామినేషన్ పత్రాల్ని దాఖల్ చేశారు. హైదరాబాద్ నగర పార్లమెంటరీ నియోజక వర్గమునుండి లోకసభకు డాక్టర్ జి.ఎస్. మెల్‌లోచే ఎం. పి. నామినేషన్ దాఖల్ చేశారు. వీరుకాక ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అబ్దుల్ వాహెద్ ఒవైసి, జనసంఘ అభ్యర్థి ఎల్ వి.ఎస్. శర్మ, లోకసభకు నగర నియోజక వర్గంనుండి నామినేషన్ పత్రాల్ని దాఖల్ చేశారు.

రాష్ట్ర శాసనసభకు నగరములో వివిధ నియోజక వర్గాలనుండి ఈదిగువ తెలిపినవారు నామినేషన్‌ల దాఖల్ చేశారు:

సుల్తాన్‌బజార్, ఇస్మాయిల్ జబి (మజ్లిస్), బేగంబజారు సయ్యద్ సిరాజుద్దీన్ (మజ్లిస్), జానీలాల్ (ఇం), బిలాల్ బాబ్ భార్గవ (జనసంఘ) హైదోర్టు భాతీ మొహియుద్దీన్ (మజ్లిస్), ఓం ప్రకాశ్ (ఇం). పత్తర్ ఘట్టి సుల్తాన్ మహబూద్దీన్ అవైసి (మజ్లిస్), మలక్‌పేట ఖాజా అబుసయీద్, (మజ్లిస్), యాఖూత్‌పురా మీర్ మహబూబ్ అలి (మజ్లిస్), అసిఫ్‌నగర్ అహ్మద్ హుసేన్ (మజ్లిస్), జూబ్లీ హిల్స్ రోడా మిస్త్రీ (కాంగ్రెస్), జానకి ప్రసాద్ (కాంగ్రెస్ డమ్మీ) అమీనుర్ రహీమ్ గాంధి (ఇం).

జిల్లాలనుండి గూడా వివిధ నియోజకవర్గాలనుండి అభ్యర్థులు నామినేషన్ పత్రాల దాఖల్ చేస్తున్నట్టుల వార్తలు చేరుతున్నాయి.

.....

రాయగిరిలో రంగవల్లికలకు బహూకరణ

కాంగ్రెసు ఎన్నికల ప్రచారంలో కొత్త తీరు

(మా విలేఖరి)

రాయగిరి, జనవరి 19

రాయగిరి గ్రామములో ముగ్గుల ప్రదర్శనానికి తాలూకా కాంగ్రెసు ఎన్నికల కమిటీ అధ్యక్షులు శ్రీ కె. నాగేంద్రరావు 18 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ముగ్గుల అలంకరణతోపాటు శ్రీ టి. లక్ష్మారెడ్డికే మన ఓటు కాదెల్ల గుర్తుకే మన ఓటు అని తమ తమవాకిళ్ళముందు అలంకరించిన వారిలో ప్రథమ శ్రేణిలో గెలిచిన వారికి శ్రీ జనార్దన్ (రాయగిరి యువజన కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి), బహుమానములు పంచారు. ప్రథమ బహుమానము శ్రీమతి పొట్టిపల్లి గంగమ్మ ద్వితీయ బహుమానం సారలక్ష్మమ్మ తృతీయ బహుమానం శ్రీ కల్లెం నర్సమ్మ పొందారు. 40 గృహముల స్త్రీలను చేర్చి ముగ్గుల ప్రదర్శము చేసినందుకు తాలూకా కాంగ్రెసు కమిటీ పక్షాన శ్రీ జనార్దన్ శ్రీమతి పొట్టిపల్లి గంగమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లవ సం॥ పుష్య శు॥ పూర్ణిమ రా॥ 11-46 పునర్వసు సా॥ 4-45 రా॥ వ. 1-33 మొ॥ 8-19 వరకు (శాలివాహన శకము: 80-10-1883) 20-1-1962 శనివారము

"అనఘ బ్రహ్మాండ తేజోమయంబు శుక్ల మగ్రభాసిత మెద్ధానియతులసారరసము విశ్వంబు నది యహర్మహితకాల బుద్ధమై చేయు బహువిధ భూతసృష్టి."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

20 జనవరి 1962

శని వారము

రాజధానిలో జంతు ప్రదర్శనశాల

—(o)—

హైద్రాబాదు నగరములో ఒక మంచి జంతు ప్రదర్శనశాలను యేర్పాటుచేయుటకు సుమారు రెండు సంవత్సరాలనుండి కృషి జరుగుచున్నది. ప్రతి సంవత్సరము యీప్రదర్శనశాలపైన సుమారు నాలుగు లక్షల రూపాయలు ఖర్చుచేయుటకు నిర్ణయించబడినది. ఈప్రదర్శనశాలను పూర్తిగా యేర్పాటుగావించుటకు సుమారు నలుబది లక్షల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడినది. ఇప్పటివరకు సుమారు పదునాలుగు లక్షల రూపాయల ఖర్చు జరిగి, యీ ప్రదర్శనశాలకు ఒక స్వరూపము యేర్పడినది. మీర్ ఆలంచెరువు వద్ద విశాలమైన ప్రాంతములో నిర్మాణమగుచున్న యీ జంతు ప్రదర్శనశాల మన దేశములోని అత్యుత్తమ ప్రదర్శన శాలగా రూపొందగలదని ఆశించుచున్నాము.

పూర్వము హైదరాబాదు రాష్ట్రములో పబ్లిక్ గార్డెనులోని ఒక చిన్న విభాగమున కొన్ని జంతువుల పెంపకము జరుగుచుండెను. కాని యీ జంతువుల సంఖ్య కొద్దిగానుండెను. పబ్లిక్ గార్డెన్‌లోని విభాగము జంతు ప్రదర్శనశాలకు తగినది కాదని నిర్ణయించి, యీ నూతన ప్రదర్శనశాల నిర్మాణానికి కృషి ప్రారంభము చేయుట జరిగినది. ప్రతి ముఖ్యపట్టణములోను ఉండవలసిన సంస్థలలో జంతుప్రదర్శనశాల యొకటి. మంచిజంతుప్రదర్శనశాల లేని లోపము చాలకాలమునుండి హైదరాబాదు పట్టణానికి ఉండెను. ఇప్పుడు యీక్రొత్త ప్రదర్శనశాల యేర్పాటుతో ఆలోటు తొలగిపోగలదని ఆశించవచ్చును. ఇందుకు సర్వవిధాల సహాయపడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి ప్రశంసనీయమైనది.

రెండు రోజుల క్రింద యీ నూతన జంతు ప్రదర్శనశాలకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖు లాంఛనప్రాయముగా ప్రారంభోత్సవము గావించినారు. మన దేశములో అడవుల పెంపకము, పోషణలతో పాటు, వన్యమృగ రక్షణ, పోషణ మిక్కిలి ఆవశ్యకములైనవి. శ్రీ పంజాబ్‌రావు దేశముఖు తమ ఉపన్యాసములో ఉద్ఘాటించినట్లుగా వన్యమృగ రక్షణ మరియు పోషణ కేవలము వినోదాత్మకమైనదేగాక విజ్ఞాన ప్రదము మరియు ఉపయుక్తమైన కృషియనిగూడ నిస్సందేహముగ చెప్పవచ్చును. జాతీయ ఉద్యానవనాలు, జంతు ప్రదర్శనశాలలు ప్రజల దృక్పథములోను ప్రవర్తనలోను క్రొత్త మార్పునకు కారణభూతము కాగలవని శ్రీ పంజాబ్‌రావు చేసిన ఉద్ఘాటన గమనించదగినది. మనదేశములోని ప్రకృతి సంపదలో విశేషించి వనసంపద వన్యమృగ సంపదలలో వైవిధ్యముతోకూడిన ప్రయోజనము గోచరించుచున్నది. ఈ సంపద నంతటిని జాగ్రత్తగా కాపాడి పోషించవలసిన ఆవశ్యకతకలదు. దేశాభివృద్ధికి యీ కార్యము మిక్కిలి అవసరమైనది.

ఈ ప్రారంభోత్సవ సందర్భములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ కార్యదర్శి ప్రదర్శనశాలకు సంబంధించిన వివరాలను చక్కగా తెలియజేసియున్నారు. ఇందులోని ఉద్యానవనము, జంతువుల ప్రదర్శనశాల మిక్కిలి ఆధునిక పద్ధతులలో యేర్పాటు జరుగుచున్నవనియు వీనితోపాటు ఒక చేపల ప్రదర్శన విభాగముకూడ యిందులో చేర్పుట జరుగుచున్నదనియు వ్యవసాయశాఖ కార్యదర్శిగారు తెలియజేసినారు. అడవులరక్షణ, వన్యమృగ రక్షణ కొరకు రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధనుతీసుకొనుచున్నారనియు, వారి అధ్యక్షతన జరిగిన వన్యమృగ సలహాసంఘ సమావేశములో వేటను ఒకసంవత్సరము నిషేధించుటకు నిర్ణయించి అమలుచేయుట జరిగినదనియు వ్యవసాయశాఖ కార్యదర్శిగారు వివరించినారు. ఈ ప్రదర్శనశాలలో ఒకవస్తుప్రదర్శనశాలను, ఒక గ్రంథాలయమును కూడ చేర్చుట జరిగినదని వ్యవసాయశాఖ కార్యదర్శిగారు తెలిపినారు. మొత్తముమీద యీ ప్రదర్శనశాల సర్వాంగ సుందరముగా రూపొందించబడుట గమనించదగిన విశేషము. వ్యవసాయ, అటవీశాఖల మంత్రిగారైన శ్రీ రామచంద్రారెడ్డి గారు పరిపాలనాదక్షులు; కార్యశూరులు. వారు మంత్రిగా నుండిన కొద్దికాలములోనే తమ యధీనములోనున్న శాఖలలో ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించినారు. ఈ అభివృద్ధిలోని ఒక భాగము ప్రస్తుత జంతుప్రదర్శనశాల. ఇందుకు శ్రీ రామచంద్రారెడ్డిగారిని ప్రత్యేకముగా అభినందించుచున్నాము.

—...

ఉధాంట్‌తో చర్చలకు హాలెండ్ సంసిద్ధత

దిహేగ్, జనవరి 19

పశ్చిమ ఇరియన్ సమస్యపైఇండోనీషియాతో ఏర్పడిన వివాదం శాంతియుత పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్‌తో చర్చలు జరుపడానికి హాలెండ్ గత రాత్రి తన సమ్మతిని ప్రకటించింది.

డచ్చి ప్రధాని ప్రొ॥ జాన్ డిక్వే గత రాత్రి ఒక ప్రకటనచేస్తూ డచ్చి న్యూగినీకి ఎవరినైనా పరిశీలకుల్ని పంపాల్సిందిగా ఉథాంట్‌కు విజ్ఞప్తి చేశాడు. జాన్ డిక్వే యిదే ప్రతిపాదన మాజీ కార్యదర్శి హామర్షెల్డ్ హయములో కూడా చేశాడు.

—

ఆరు నెలలుగాజీతం రాని హెడ్‌మాస్టర్

సిద్దిపేట, జన 19

దుద్దెడ నాన్ ఫ్లాటులో ఒక గ్రామమందు హెడ్మాస్టరుగా పనిచేస్తున్న ఒకరికి ఆరు మాసాలనుండి జీతంరావడంలేదని తెలుస్తున్నది. దాదాపు 10 సంవత్సరముల నిర్విరామగలదు ఆ ఉపాధ్యాయుడు పెద్దకుటుంబముగలవాడు కూడా అధికారులకు ఎన్నిదరఖాస్తులు పెట్టుకొన్నను ఫలితము శూన్యముగా ఉన్నదట.

గంటకు 450 టన్నుల ఇసుకను చేరవేసే "తాడు దారి"

బీహార్‌లో నిర్మాణానికి కంట్రాక్టు

పాట్నా, జనవరి 19

దామోదర్ నదిలోయనుంచి బీహార్‌లోని ధూరియా బొగ్గుగనులవద్దకు గంటకు 450 టన్నుల ఇసుకను చేరవేసేందుకు "ఎయిరియల్ రోప్‌వే" "తాడుబాటను" పౌ 20 00,000 ల కంట్రాక్టుకు బ్రిటిష్‌సంస్థ 1టి నిర్మించనున్నది.

లండన్‌లోని బ్రెథోరోక్ వేవ్ సంస్థకు ఈపనిని భారత బొగ్గు మండలికం ట్రాక్టుకు ఇచ్చినది. ఇసుకనుతవ్వితీసి మార్గాలలోనూ రవాణా చేయడానికి ఉపయోగపడే యంత్రములనూ, పరికరములనూ బ్రెథో నిర్మించవలసి ఉన్నది. 1964 వసంతానికి పూర్తి అవుతుంది. ఇంత పెద్ద ఎయిరియల్ రోప్‌వే ప్రపంచములో మరెక్కడా లేదు

ఈప్రాజెక్టులో పనిచేసే ఉద్యోగుల నివాస గృహాల నిర్మాణమువలన జమాబాద్ చేరువలో ప్రారంభమైనది. పని సరిగ్గా జరిగించి పర్యవేక్షించడానికి బ్రెథోసంస్థ నిపుణులు 20 మంది వస్తారు.

వెయ్యికంటే ఎక్కువ మంది భారతీయులకు ఈప్రాజెక్టులో ఉద్యోగాలు లభించుతవి. పని తుణ్ణగా తెలుసుకొనడానికి ఒకరిద్దరు భారతీయ ఇంజనీరింగు విద్యార్థులు లండన్‌లోని బ్రెథో కర్మాగారములకు వెళ్ళి వచ్చే అవకాశము ఉన్నది.

—...

హైద్రాబాదులో రిపబ్లిక్ దినోత్సవం

హైద్రాబాద్, జనవరి 19

ఈనెల భారత రిపబ్లిక్ దినోత్సవం జనవరి 26వ తేదీ శుక్రవారమునాడు జరుగుతుంది.

రాష్ట్రరాజధానిలో సైనిక విన్యాసాలు ఆరోజు ఉదయము 9 గంటలకు ప్రారంభమవుతాయి. సికిందరాబాదు పెరేడ్ మైదానములో జరిగే యీ విన్యాసాలలో సైనిక, వైమానిక, రాష్ట్ర పోలీసు, రైల్వేరక్షణ, అగ్నినిర్వాపక, ఎన్.సి.సి. దళాలు పాల్గొంటాయి. ఈపెరేడ్‌లో గవర్నర్ సైనిక వందనము స్వీకరిస్తారు. వివిధ ప్రభుత్వశాఖల, సంస్థల కార్యకలాపాలను తెలియచేసే అలంకార శకటాల ఊరేగింపు ఒకటి సైనిక విన్యాసాల తర్వాత జరుగుతుంది ఈఊరేగింపులో 1 వ్యవసాయశాఖ, 2 పశుపోషకశాఖ, 3 పెంపుడు జంతువులు, 4 విద్యుత్ ప్రాజెక్టులు, 5 హైవేస్ శాఖ, 6 వాణిజ్య పరిశ్రమలశాఖ, 7 సమాచార, పౌర సంబంధాలశాఖ, 8 నీటి పారుదలశాఖ, 9 వైద్యశాఖ, 10 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, 11 నిజాం చక్కెర ఫ్యాక్టరీ, 12 ఉస్మానియా విశ్వవిద్యాలయం, 13 పోలీసుశాఖ, 14 ప్రాగాటూల్స్ కార్పొరేషన్, 15 ప్రజారోగ్యశాఖ, 16 విద్యాశాఖ, 17 డైరక్టర్ కార్యాలయము, 18 లఘు పరిశ్రమల సంస్థ, 19 సాంఘిక సంక్షేమశాఖ, 20 సాంకేతిక విద్యాశాఖ, 21 టౌన్ ప్లానింగు, 22 శ్రీ సంక్షేమ శాఖలు పాల్గొంటాయి.

సైనిక విన్యాసాలు పూర్తయిన పిదప యీఊరేగింపు పెరేడ్ మైదానమునుంచి బైలుదేరి సర్దార్ పటేల్ రోడ్ మెలిగాఫ్ ఆఫీసు, మహాత్మా గాంధీ రోడ్డు, రాణిగంజ్, టాంక్ బండ్, బషీర్‌బాగు, ఆబిడ్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, సిద్ధంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, పత్తర్‌గట్టీల మీదుగా చార్మినార్ వరకువెడుతుంది. తరువాత యీఊరేగింపు చార్మినార్ నుంచి బైలుదేరి సిద్ధంబర్ బజార్, ముక్రంజాహిరోడ్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్‌ల మీదుగా ఫతేమైదాన్‌కు వెడుతుంది.

అత్యంత రమణీయముగా అలంకరించిన శకటాలకు ఎనిమిది బహుమానాలిస్తాడానికి ప్రభుత్వము నిర్ణయించింది. అదేరోజు సాయంత్రము రాజభవన్‌లో జరిగే ప్రత్యేక ఉత్సవంలో గవర్నర్ యీబహుమతులనుఇస్తారు

ఈరిపబ్లిక్ దినోత్సవాల సందర్భముగా ఆరాత్రి 7-15 గంటలకు గవర్నరు హైదరాబాదు ఆకాశవాణిలో తమ సందేశాన్ని ఇస్తారు.

జిల్లాలలో

జిల్లా కేంద్రాలలో పోలీసుశాఖ విన్యాసాలు జరుగుతాయి జిల్లా కలెక్టర్లు వందనం స్వీకరిస్తారు. పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలలో ఆరోజు వాటి ప్రత్యేక కార్యక్రమాలుంటాయి. గ్రామాలలోకూడా యీఉత్సవము జరుగుతుంది. గ్రామానికి మధ్యన జాతీయపతాకను ప్రతిష్ఠాపిస్తారు. పాఠశాలల బాలబాలికలు జాతీయ గీతాల్ని ఆలపిస్తారు.

ఈపౌర ప్రభుత్వ భవనాలను దీపాలతో అలంకరించరు. ప్రజలు తమ భవనాలను దీపాలతో అలంకరించడాన్ని ప్రోత్సహించే ఉద్దేశముతో హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సరిహద్దులలో దీపాలతో అలంకరించిన భవనాలకు రెండు బహుమతులిస్తారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా జాతీయ పతాక నెగుర వేయడానికి ఎట్టి నిబంధనలు లేవు.

...—

కేంద్ర కార్మికశాఖా ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ, 1962 జనవరి 25వ తేదీన ఉదయం 8-15 గంటలకు బొంబాయినుండి రైలుమార్గంగా హైదరాబాదుకు వస్తారు. జనవరి 28వ తేదీన ఉదయం 9-50 గంటలకు బొంబాయి తిరిగి వెళుతారు.

ప్రముఖ నాయకులతో స్వతంత్రపార్టీ పోటీపడదట

అలాగే తనపట్లకూడా కాంగ్రెసు వ్యవహరించాలని ఆచార్య రంగా అభిప్రాయం

హైద్రాబాద్, జనవరి 19

స్వతంత్రపార్టీ సమ్మెలన్నిటినీ రద్దు చేస్తుందని ఎన్నడూ ప్రకటించబడకపోయినా అలా ప్రచారము చేయడం ప్రజల్ని పెడత్రోవన పెట్టడానికేనని స్వతంత్రపార్టీ వర్తకులపై జులుం జరుగకుండా నిరోధిస్తుందని వర్తకుల ప్రయోజనాల్ని కాపాడుతుందని నేడుస్వతంత్రపార్టీఅధ్యక్షుడుఆచార్య రంగా "రంగాభవన్"లో జరిగిన విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. అమ్మకం పన్ను అధికారులు వర్తకుల్ని చాలా పీడిస్తున్నట్లాయన అన్నారు.

భూమిశిస్తు రద్దుకు మాత్రము స్వతంత్రపార్టీ ప్రయత్నిస్తుందని మాత్రము శ్రీ రంగా తెలిపారు. ప్రధాని శ్రీ నెహ్రూ తమ పార్టీ మానిఫెస్టో చదవకుండానే విమర్శిస్తున్నట్లాయన పేర్కొన్నారు.

తో ఆపరేటివ్ ఫార్మింగ్ ద్వారా రైతుల్ని బానిసలు కావిస్తూ కొత్త రకం ప్యూడలిజాన్ని కాంగ్రెసుప్రవేశపెట్టుతున్నదేగాని స్వతంత్ర పార్టీ ఫ్యూడల్ వ్యవస్థను తిరగతోడతలుస్తున్నదనడం పరిశీలనకూడా శ్రీ రంగా అన్నారు. అసలు అన్ని పార్టీలకన్న ఫ్యూడలిస్టులు అధికముగా ఉన్నపార్టీ కాంగ్రెసే నన్నారు.

స్వతంత్రపార్టీని హెలికాప్టర్ పార్టీ అనడమేగాని ఉన్నఒక్క హెలికాప్టర్ నైనా నడుపు కోడానికి ఇంతవరకూ లైసెన్సు ఇవ్వబడలేదని ఆచార్య రంగా తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డికి స్వతంత్రపార్టీ పోటీ నిలుపుతుందా అన్న ప్రశ్నకాయన గౌరవ ప్రతిష్ఠలు అర్జించుకున్న ప్రధాన రాజకీయ నాయకులెవ్వరికీ స్వతంత్రపార్టీ పోటీ పెట్టదని అలాగే కాంగ్రెసు కూడా తన పట్ల వ్యవహరించాలని కోరుతున్నానని ఆచార్య రంగా తెలిపారు. అయితే యీపద్ధతి శ్రీ కృష్ణ మీనన్ విషయంలో ఎందుకు అనుసరింపబడలేదన్న ప్రశ్నకాయన తమ పార్టీ శ్రీ మీనన్‌ను నాయకుడుగా గుర్తించడం లేదన్నారు

కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలపొత్తు ఏమిటి?

ప్రజలు ఆలోచించాలని

ఉయ్యూరుసభలోప్రముఖుల ప్రసంగాలు

(ప్ర. వి)

ఉయ్యూరు, జన 9

ఉయ్యూరు నియోజక వర్గములోని గండిగుంట గ్రామములో శ్రీ గుంజా అంజయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శాసనసభ్యులు శ్రీ నందూరి శ్రీనివాసరావు రెడు హరిజన వాడలలో జండా ప్రతిష్ఠాపనలు చేశారు. శ్రీ రంగాచార్యులు కాను కమ్యూనిస్టు పార్టీని ఎందుకు వదిలినది, కాంగ్రెసును ఎందుకు బలపరచవలసినది పేర్కొన్నారు.

పిమ్మట ఉయ్యూరు హరిజనవాడలో శ్రీ సుంకర శ్రీరాములు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ బొమ్ముబూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొందరు వ్యక్తులు కాంగ్రెసుకు ఓట్లు యిస్తే పనులలో నికి రానీయమని బెదిరిస్తున్నారని వారి బెదిరింపులకు లొంగే ప్రజలులేరనీ ప్రజాశ్రేయస్సు కొరకు పాటుబడుచున్న కాంగ్రెసుకే ఓట్లు యిచ్చెదమని అన్నారు శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు యీనాడు సిద్ధాంతరిక్యా సంబంధం ఏమాత్రం లేని స్వతంత్ర పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు యెందుకు కలియుచున్నవో ఆలోచించవలసిందిగా హెచ్చరించారు. 1955 లో కమ్యూనిస్టులపై కత్తి కట్టిన ఆచార్య రంగా యీవాడు వారితో పొత్తు ఎందుకు పెట్టుకొనుచున్నారో తెలుసుకొనవలసినదని ప్రశ్నించారు.

శ్రీ నందూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెసు ఏవిధముగా స్వాతంత్ర్యము సంపాదించినది. ట్రేడ్ యూనియన్ సంస్థలనుగుర్తించి కార్మికుల శ్రేయస్సుకొరకు యే విధముగా పాటుపడినది. హరిజనులకొరకై చేయుచున్న కృషిని వివరీకరించారు.

ఈనియోజకవర్గములో శ్రీ కాశాని వెంకట రత్నం కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

ఖమ్మంజిల్లాలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారోద్యమం

(స్వ వి.)

ఖమ్మం, జనవరి 19

ఖమ్మంజిల్లాలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారము వేగముగా సాగుతున్నది.

ఇప్పటికి జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో మొత్తము యాభైకి పైగా బహిరంగ సభలూ, నూటికి మించి కార్యకర్తల సమావేశాలూ జరుపబడినవి. ప్రజలకు కాంగ్రెసు ఆశయాలను, కార్యకర్తలకు సూచనలనూ ఇవ్వడానికి ఈ సభలు, సమావేశాలు ఎంతగానో తోడ్పడినవి. కాంగ్రెసు ప్రచారనిమిత్తం ఇప్పటికి జిలా కాంగ్రెస్ సంఘం వివిధకార్యక్రమాల క్రింద 50 వేల కరపత్రాలను పంచింది.

జిల్లాలో కాంగ్రెసు వాదులలో ఇంతవరకూ వున్న అంతర్గత విభేదాలు, అభిప్రాయ భేదాలు, సంపూర్ణముగా సమసిపోయినవనీ అందరు అభ్యర్థులు, జిల్లా కాంగ్రెసు, జిల్లా పరిషత్ అధ్యక్షులతో సహకరిస్తే, జిల్లాఅంతటా పర్యటన జరుపుతారనీ డి. సి. సి. కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా పేర్కొన్నారు.

గోవిందాపురంగ్రామంలో కొట్లాట

మధిర తాలూకా లక్ష్మీపురం శివారు, గోవిందాపురం గ్రామములో గత 14వ తేదీ మధ్యాహ్నం అగ్రామ కాపురస్తుడు శ్రీ సంకాయలపాటి సీతయ్య అను వ్యక్తిని అదే గ్రామ కాపురస్తులు తమ్మారావు గోవిందు, తమ్మారావు మస్తాన్, తమ్మారావు భద్రయ్య, తమ్మారావు వెంకటకోటయ్య, (ముసలయ్య) కానగంటి వెంకయ్య, తమ్మారావు నారాయణ ఇంకా కొందరు వ్యక్తులు కలిసి నడిబజారులో దౌర్జన్యపూర్వకముగా, దారుణముగా దెబ్బలు కొట్టినట్లు తెలుస్తున్నది. సీతయ్య స్వంత చేసుకుండా తమ బండ్లను పోనివ్వక నిరాకరించిన ఫలితముగా ఈ రకమైన చర్యకు దిగినట్లు ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని లోగడ కూడా తన స్వంత యింటికి నిప్పంటించి దగ్ధం చేసినట్లు అప్లికేషను ద్వారా తెలుపుతూ బోనకల్లు పోలీసు ఇన్స్పెక్టరుకు చర్య గైకొనవలసినదిగా ఆతడు విజ్ఞప్తి చేశాడు.

—...

లావోస్ నాయకత్రయం చర్చల వైఫల్యం

జెనీవా, జనవరి 19

లావోస్ సమస్యపై జెనీవాలో సాగుతున్న సమావేశపు సంయుక్తాధ్యక్షులతో పాటు నిన్న లావోస్ నాయకత్రయం - బోనోం, సౌవన్నఫౌమా, సౌఫన్న వాంగ్‌లు - చర్చలు జరిపి తిరిగి తాము సమావేశమయ్యే విషయంపై ఏకాభిప్రాయానికి రాజాలకపోయారు. ఈ చర్చలు దాదాపువిఫలమైనప్పటికి తిరిగి బ్రిటిష్ సంయుక్తాధ్యక్షుడు మాల్కం మాక్డొనాల్డ్ జనలో కొనసాగగలవని తెలుస్తున్నది. నిన్న జరిగిన తీరి సమావేశం 95 నిమిషాలు సాగింది.

పిమ్మట ముగ్గురు రాకుమారులు విడిగా హువగంటనేవు మాట్లాడుకొని తమ సమావేశాన్ని గురించి ఏకాభిప్రాయానికి రాజాలకపోయారు.

—...

పారిపోవాలని పోర్చుగీసుడిటెన్యూలయత్నం

పాంజిం, జన 19

మార్మగోవా డిటెన్యూలశిబిరము నుండి రహస్యంగా తప్పించుకుపారిపోవాలని గతరాత్రి కొందరుపోర్చుగీసు డిటెన్యూలు ప్రయత్నించారు. వారిలో పోర్చుగీసు గవర్నర్ జనరల్ మంత్రిమండలి అధ్యక్షుడు కెప్టెన్ జోస్ డి కాస్త్రెలో ఫిజీరా కూడా ఉన్నాడు. అధికారులు అప్రమత్తులై ఉండి వారి ప్రయత్నాన్ని భగ్నపరిచారు.

—

గోవాపై చర్యవల్ల సమితి బలహీనపడలేదు

రక్షణమంత్రి శ్రీ మీనన్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 19

గోవాపై భారత ప్రభుత్వము తీసుకున్న విజయ చర్యవల్ల ఐక్యరాజ్యసమితి బలహీనమైనదనడము నిజాన్ని మరుగుపరచి మాట్లాడడమేనని నిన్న అంతర్జాతీయ న్యాయ వ్యవహారాల భారతసంస్థ ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ న్నారు.

పాకిస్తాన్‌తో వాదిస్తూ కాలక్షేపంచేసే తీరికలేదు

అంబాలా బహిరంగసభలో కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహ్మద్ ప్రసంగం

అంబాలా, జనవరి 19

"ఆసియానాడు కాశ్మీర్ సమస్య అంటూలేనే లేదు. కాశ్మీర్ భారత దేశములో విలీనంకావడం తిరుగులేని చర్య. గత 14 సంవత్సరాల్లో పాకిస్తానులో ఏర్పడిన 10 ప్రభుత్వాలూ కూడా యిందుకు విఘాతం కల్పించలేక పోయాయి" అని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహ్మద్ గత రాత్రి అన్నాడు.

ఈవాడు కాశ్మీర్ సమస్యను తిరిగి పాకిస్తాన్ భద్రతా సంఘానికి నివేదిస్తున్నదంటే అది సొంత బుద్ధికాదనీ కొన్ని రాజ్యాల ప్రోద్బలం ఉందనీ ఆతడన్నాడు.

బక్షీ గులాం మహ్మద్ రెండుదినాలుగా పంజాబులో పర్యటిస్తున్నాడు. నిన్నటితో ఆపర్యటన ముగిసింది.

పాకిస్తాన్‌లోని మిలటరీ పాలకులు పాకిస్తాన్ ప్రజలకు భయపడుతున్నారనీ వారిని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నంలోనే పాక్ అధికారులు కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘానికి తీసుకుపోవాలను కుంటున్నారని బక్షీ అన్నాడు పంచాయతి ఎన్నికలైనా జరుపుకొనే అమభవము లేని వారు కాశ్మీర్‌లో ద్విసభ్యత్వం విషయం మాట్లాడుతుండడం విచిత్రమేనని బక్షీ గులాం మహ్మదుఅన్నాడు.

ఈవాడుభారత దేశానికి కాశ్మీర్‌కు గల సమస్య ఒక్కటే-ప్రగతి వేగాన్ని నిలువబెట్టడం. అంతే తప్ప ఈవృథా అభూత కల్పనల వివాదాలతో కాలక్షేపం చేసే వ్యవధి లేదు అని బక్షీ అన్నాడు.

—

1960 సంవత్సరము కంపెనీల సవరణచట్టం

హైదరాబాద్, జనవరి 19

1960 సంవత్సరం కంపెనీల సవరణ చట్టం డిసెంబరు 1960 నుండి అమలు పర్చినప్పుడు చట్టములోని ముఖ్యసవరణలు వాటికి పూర్తిగా అమలుపర్చవలసిన అవసరమును పత్రికల ద్వారానూ, చాంబరు ఆఫ్ కామర్సులకు సర్క్యులర్ల ద్వారానూ, కంపెనీలు, వారిమేనేజిమెంట్లకు సలహా ఇవ్వబడింది. వారు చట్టప్రకారము పంపవలసిన రిటరు లు కంపెనీల రిజిస్ట్రారువారికి సకాలంలో పంపనిచో, కట్టవలసివచ్చు అదనపు ఫీజు గురించికూడా తెలియజేయడమయింది. అట్లు తగునలహా ఇచ్చినప్పటికి కంపెనీల వద్ద నుండి వ్యక్తుల వద్ద నుంచి సకాలములో రిటర్నులుపంపక అదనపు ఫీజు కట్టవలసివచ్చుచున్నదని ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భములో చట్ట సవరణలవలన కంపెనీలు ప్యాసు చేయు కొన్ని తీర్మానములు పంపవలసినదిగా క

ఉక్రెయిన్‌లో రామాయణ నాటకం

మాస్కో, జనవరి 19

లెనిన్‌గ్రాడ్ రచయిత నికోలస్ పోద్జా రామాయణ కావ్యాన్ని ఆధారంగా చేసుకుని వ్రాసిన "భారత దేశపుతిక" అనే నాటకాన్ని పశ్చిమ ఉక్రెయిన్‌లోని లవోవ్ నగరపు థియేటర్ వారు ప్రదర్శించారు.

భారతీయ కళా కేంద్రానికి చెందిన నృత్య బృందం యీ నాటక ప్రదర్శనలో యీ థియేటర్‌కు సాయపడింది. గత పదాది లవోవ్‌కు అతిథులుగా వచ్చి ప్రదర్శనలిచ్చిన యీ భారతీయ కళాకారులు భారతీయ శాస్త్రీయ నృత్యాల గురించి ఉక్రేనియన్ నర్తకీ నర్తకులకూ, స్టేజ్ డైరెక్టర్లకూ పరిచయము చేశారు. సెట్లు దుస్తులు సంగీతం-వీటి గూర్చి కూడా వారు సలహా లిచ్చారు.

8 వ సంయుక్త వారం

మరల మరల, చూచుటకు యిష్టపడే ఉత్తమ చిత్రం అన్న పూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు

(తెలుగు)

తా: వాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, రాజసులోచన, ఇ. వి. సరోజ

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఎ.

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

దీపక్ మహల్

హైదరాబాద్

రాజేశ్వర్

సికింద్రాబాద్

రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

నేడే ప్రారంభం

విశ్వశాంతి పిక్చర్స్

స్త్రీ జీవితం

(తెలుగు)

తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.

రీగల్ టాకీస్

హైదరాబాద్

ఆటలు: 2-00, 6-15, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్

